జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
శనివారం15-6-2024
పేజీలు :8





## ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి:** జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టులకు సంబంధించి, వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వే లైన్ కు సంబంధించి, జిల్లాలో 59.17 హెక్టార్ల భూసేకరణ జరపాల్సివుండగా, 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాధీనం చేసుకొని, రైల్వే లకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి, మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్ ల మధ్య రైల్వే డబ్లింగ్ లెన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి, కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045 ఎకరాల భూసేకరణ కు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి, పిఎన్ పబ్లిష్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి, చింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వే లకు అప్పగించాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణ కు గాను, 507.2925 ఎకరాలకు అవార్డ్ పాస్ కాగా, రూ. 144.84 కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875 ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 407.0450 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ. 98.34 కోట్లు పరిహారం చెల్లించినట్లు, ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ. 88.94 కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (పాలేరు లింక్ కెనాల్) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34 ఎకరాల భూసేకరణ కుగాను, 1569.39 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటి వరకు భూ పరిహారం క్రింద రూ. 93.39 కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ. 7.30 కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15 ఎకరాల భూసేకరణ కు గాను 325.30 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రూ. 19.59 కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18 ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్ట్ ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు 190.16 ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ, రోడ్ల విస్తరణ, ఆర్ యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీ కి సంబంధించి జేవీఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి, జాయింట్ సర్వే లు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధి కి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారుల, రోడ్లుభవనాల, ఇర్రిగేషన్, మునిసిపల్, రైల్వే శాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి చేయూతనందిస్తుంది- మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి:** ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి చేయూత నందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య శాఖకు చెందిన అంశాల ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పంట నష్టం అందించేందుకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. రైతులు ప్రకృతి కనుగుణంగా, వాతావరణ పరిస్థితుల మేరకు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. విత్తన కంపెనీలను ప్రతి నెల సమావేశ పరిచి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన విత్తనాలను అందించే విధంగా సమాయత్తం చేయడం జరిగిందన్నారు. రైతులు ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. దళారులను ఆశ్రయించి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. విత్తనాల విషయంలో రాజీపడి మోసపోవద్దన్నారు. రైతు భరోసా కార్యక్రమానికి సంబంధించి రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులతో

మిగతా 3లో

## సామాన్యులకు అందుబాటులో ధరణ: మంత్రి పొంగులేటి

- సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్
- రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు
- గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ
- సిద్ధమవుతున్న ధరణి నివేదిక



2లో

# కాంగ్రెస్ గెలుపుకు నవీన్ నాయక్ కృషి మరువలేనిది

**శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడు ఐలయ్య.**

**కారేపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి:** అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నవీన్ నాయక్ చేసిన కృషి మరువలేనిదని కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి(సంత) దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య కొనియాడారు. కారేపల్లి మండలం పోలంపల్లి లో శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నవీన్ నాయక్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంత చైర్మన్ మాట్లాడుతూ నవీన్ కు కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఆయన చేసే సేవా కార్యక్రమాలే ఆయనను ఉన్నత స్థానానికి తీసుకు వెళ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తోపాటు సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోత్ భీముడు నాయక్, గుగులోత్ బాబు, బోడ సెట్ రామ్, అజ్మీరా వీరన్న, మైనార్టీ నాయకుడు గౌస్, గుగులోత్ వంశీ నాయక్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయురాలైన ఎంఎల్ఏ.

**సత్తుపల్లి జూన్ 14 ప్రజా జ్యోతి,ఆర్‌సి :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ బడిబాట కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. మొదటగా అంగన్వాడి సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో 5 ప్లస్ చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించగా వారికి స్వయంగా పలక ల ద్వారా అ ఆ లు రాసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేసిక్స్ అనేవి కచ్చితంగా ఉండాలని ఈ బేసిక్స్ వలన చిన్నారులకు భవిష్యత్తు పునాది ఏర్పడుతుందని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫామ్ అందజేసినారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయిలో ఉన్నానని గొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదివినారని ప్రవేటు పాఠశాలలో లక్షలు లక్షలు ఫీజు చెల్లించే బదులు ప్రభుత్వ పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి అనేక సౌకర్యాలు కల్పించారు .వీటిని ఉపయోగించుకొని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పునాదులు వేసుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, సొసైటీలో గొప్పగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు ఎండిఓ నాగేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం నక్క రాజేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు, శ్రీనివాసరావు ,సెక్రటరీ దినేష్,, అంగన్వాడీ టీచర్ పామర్తి నాగేశ్వరి కాంగ్రెస్ నాయకులు పల్లె రామకృష్ణ ,తమ్మిన రవి, వెచ్చా రాంప్రసాద్ తాటి మోహన్ రావు గుండు వీరభద్రం చింతా లక్ష్మీనారాయణ గంధం బాలకృష్ణ లతో పాటు చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జాతీయ రగ్బీ క్రీడ పోటీలకు కెజిబివి విద్యార్థిని ఎంపిక.



**ముదిగొండజూన్ 14(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర లెవెల్ ఐదోవ రగ్బీ సెవెన్స్ ఛాంపియన్షిప్ పోటీలు 2024- 25 సంవత్సరానికి ఈనెల 11,12 తేదీల్లో హైదరాబాద్ జింఖానా ఫుట్బాల్ గ్రౌండ్లో జరిగిన రగ్బీ క్రీడా పోటీల్లో మండల పరిధిలో న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని చల్లగొండ అభినయ జిల్లా తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ రగ్బీ పోటీలకు ఎంపికైందని కెజిబివి ఎస్ఓ బండారి ఇందిరా శుక్రవారం తెలిపారు. ఈనెల 19,20 తేదీల్లో మహారాష్ట్ర పూణే బల్లెవాడ ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగే జాతీయస్థాయి రగ్బీ క్రీడ పోటీలలో పాల్గొనున్నదని ఆమె చెప్పారు.జాతీయస్థాయి రగ్బీ క్రీడ పోటీలకు ఎంపికైన సిహెచ్ అభినయను ఎస్ఓ బండారు ఇందిరా,పీఈటి ఏ నిర్మలతోపాటు, ఉపాధ్యాయినిల బృందం అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

# వాహనాల రద్దీతో కాకర్లపల్లి రోడ్డు హడల్.

**సత్తుపల్లి జూన్14 ప్రజా జ్యోతి ఆర్‌సి:** డబల్ వాహనాలు వస్తే కచ్చితంగా ట్రబుల్ అన్నట్లు గా పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో ప్రత్యక్షంగా దర్శనమిస్తుంది.... నిత్యం బిజీగా ఉండే కాకర్లపల్లి రోడ్డు వాహనాలు రద్దీ పెరగడంతో పాదాచార్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. సత్తుపల్లి నుండి పాల్వంచ రహదారి కావటంతో ఆపైన ఫుడ్ పార్క్ నిర్మాణం జరుగుతుండటంతో, పదుల సంఖ్యలో గ్రామాల్లో ఉండటంతో, నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగుతుండటం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడుతుంది. అంతేకాకుండా ఇటీవల పాఠశాలలు తెరుచుకోవడంతో, ఉదయం సాయంత్రం స్కూల్ బస్సులు తిరగటంతో విద్యార్థులు... మరోపక్క వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు ఏరువులు పురుగు మందులు ల కోసం ట్రాక్టర్ ద్వారా రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. డబల్ వాహనాలు వస్తే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి రాకపోకలు క్లియర్ అయ్యేసరికి చాలా టైం పడుతుంది. అంతేకాకుండా వ్యాపార సముదాయాల ముందు ద్విచక్ర వాహనాలు పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. వ్యాపార దుకాణాల ముందు సరుకు వస్తె రోడ్డు మీద పెట్టి దింపుకోవడంతో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుంది. అధికారులు ,ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ సమస్యను తీరిస్తే వాహనదారులకు, పాదచారులకు సమయం తో పాటు ప్రయాణం సులువుగా ఉంటుందని వారు అభిప్రాయ పడుతున్నారు.





# ప్రభుత్వ పాఠశాల లో మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎంపీటీసీ కొండూరు కిరణ్

**కల్లూరు జూన్ 14(ప్రజా జ్యోతి):** పట్టణ పరిధిలోని శాంతి నగర్ లో గల పాఠశాల లోని స్థానిక ఎంపీటీసీ కొండూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి, అక్షరాభ్యాసాలు నిర్వహించినారు. అనంతరం పాఠశాల లో ప్రభుత్వం చేయిస్తున్న మరమ్మతులను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, వాటర్ సౌకర్యం,ఫ్యాన్లు,లైట్లు అన్నీ కూడా సక్రమంగా ఏర్పాట్లు చేస్తున్నారు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, మాజీ వార్డు మెంబర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, టీచర్ రత్న మాధురి,స్కూల్ చైర్మన్ దీవెన, అంగన్వాడీ టీచర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానమే ప్రాణదానం రక్తదానం చేసి పేదలకు ప్రాణదాతలు కండి

**శ్రీ శ్రీ కవితమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ కృప ఉషశ్రీ**

**తిరుమలాయపాలెం, జూన్ 14, ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న పేదవారికి ఉపయోగపడాలని రక్తదానమే ప్రాణదానమని ఇలాంటి కార్యక్రమాలపై రక్తదానం యొక్క ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం చేయాలని తిరుమలాయపాలెం మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ కృప ఉషశ్రీ, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్ నాగేశ్వరరావు తెలిపారు శుక్రవారం శ్రీశ్రీ కవితమ్మ ఫౌండేషన్, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో వారి ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తం అవసరమైనప్పుడు ఎక్కడ తయారు చేసేది కాదని మానవ శరీరంలో నుండి వచ్చేది రక్తమని ప్రతి పౌరుడు రక్తదానం చేస్తే నిరుపేద పేదలకు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడటానికి మీ అమూల్యమైన రక్తం ఉపయోగపడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు భవిష్యత్తులో కూడా ఎన్నో క్యాంపులు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, నర్సింగ్ ఆఫీసర్స్ శ్రీవిద్య, ఉపసంచాకురాలు వడిగా కవిత, తులసీదాస్, ప్రతిభ రెడ్డి, కవితమ్మ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కే జార్జ్ పెర్మండేజ్, కొర్లపాటి రవితేజ, జాగటి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న ఆర్మీ రవి

**52 సార్లు రక్తదానం చేసినందుకు అవార్డుకు ఎంపిక**

**రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేత.**

**భవిష్యత్తులో ఎక్కువ మందికి రక్తదానం చేయడమే నా లక్ష్యం: ఆర్మీ రవి**

**తిరుమలాయపాలెం, జూన్ 14, ప్రజా జ్యోతి :** ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసిన రాష్ట్ర గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డుకు ఆర్మీ రవి ఎంపిక. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. 52 సార్లు రక్తదానం చేసిన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్దవాగుతండాకు చెందిన ఆర్మీ రవి (బానోతు రవి) ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఉత్తమ రక్తదాతగా ఎంపిక చేశారు. ఈ ఎంపికలో భాగంగా శుక్రవారం రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డుతో పాటు షీల్డ్ ను అందజేశారు. జూన్ 14న ఆర్మీ రవి పుట్టిన రోజు కావడంతో ఆడిటోరియంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆర్మీ రవి మాట్లాడుతూ 52 సార్లు రక్తదానం చేయడం సంతోషంగా ఉందని, ఎంతో మంది అత్యవసర చికిత్స పొందుతున్న వారికి రక్తదానం చేసి వారికి నా వంతుగా సహాయపడ్డాననే సంతృప్తి ఉందన్నారు. ఆర్మీ యూత్ ఆర్గనైజేషన్ పేరుతో ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తలసేమీయా బాధితులకు రక్తదానం చేపిచ్చామని, భవిష్యత్తులో బ్లెడ్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎంతో మందికి రక్తదానం చేయ్యాలన్నది నా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్వి కర్ణన్, గవర్నర్ కార్యలయ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా చైర్మన్ చంద్రమోహన్, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లెడ్ బ్యాంకు ఇంచార్జ్ డాక్టర్ బాలు, బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ మంచ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి చేయూతనందిస్తుంది- మంత్రి తుమ్మల



చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులకు 7 వేల 5 వందల కోట్లు రైతుబంధు క్రింద అందించడం జరిగిందన్నారు. ఇతర దేశాల వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై ఎక్కువ దిగుబడి అందించే విత్తనాలను అందించే విధంగా కోరడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం నుండే గోదావరి జలాలను పారించేందుకు నిర్దిష్టమైన సమయంలో జూలూరుపాడు, పాలేరు, యాతాలకుంట వద్ద టన్నెల్స్ పూర్తి చేసి సత్తుపల్లి ప్రాంతానికి, అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు, టన్నెల్స్ అవసరం లేని ప్రాంతాల్కెన వైరా, లంకాసాగర్ లకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించామన్నారు. ప్రయివేటు కార్పోరేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులను నియమించేందుకు డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ, రైతుల డిమాండ్ మేర విత్తనాలు అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. ఎస్. వినోద్, జడ్పీటిసిలు, ఎం.పి.పి.లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ కు ముదిగొండ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక.



**ముదిగొండ జూన్ 14(ప్రజా జ్యోతి) :** జాతీయ మినీ మెరిట్స్ స్కాలర్షిప్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉపకార వేతనానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదిగొండకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఆపాఠశాల హెచ్ఎం శాంతి శుక్రవారం తెలిపారు. జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైన నలుగురు విద్యార్థులు రెహనా, సాహితీ, సుశాంత్, సంధ్యానను హెచ్ఎం తోపాటు, ఉపాధ్యా యుల బృందం అభినందించారు.

# నులి పురుగుల నివారణకు కృషి.

**వైద్యాధికారి అంకం అరుణాదేవి.**




**ముదిగొండ జూన్ 14(ప్రజా జ్యోతి):** నులిపురుగుల నివారణకు కృషి చేయాలని పీహెచ్సీ వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు. జాతీయ డివర్మింగ్ రోజు సందర్భంగా అంగన్వాడి, ఆశ, వైద్య సిబ్బందికు అవగాహన సమావేశం ముదిగొండ పిహెచ్సిలో శుక్రవారం జరిగింది. ఈసమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఉన్నందున అన్ని పాఠశాల, అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వారందరికి అల్బ డాజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో డెంగ్యూ నివారణకు చర్యలు, జ్వరాలుపై సర్వే చేయాలని వైద్యాధికారి అరుణాదేవి చెప్పారు. ఈసమావేశంలో హెల్త్ సూపర్వైజర్ లత, ఏఎన్ఎంలు, అంగన్వాడి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడి బడిబాట

**కల్లూరు జూన్ 14 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ లో ఉన్న అంగన్వాడి కేంద్రాల పరిధి నందు సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం 3సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసాలుని కార్యక్రమం లో సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్లు జ్యోతి, పద్మ, యశోద, లక్ష్మీ, కృష్ణవేణి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# దాసరి వెంకటరామిరెడ్డి సౌజన్యంతో బస్ షెల్టర్ నిర్మాణం...



**సత్తుపల్లి జూన్14 ప్రజా జ్యోతి,ఆర్సి:** దాసరి వీరారెడ్డి లక్ష్మీకాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) రాజకుమారి వారి సౌజన్యంతో మండల పరిధిలోని గంగారం గ్రామంలో ప్రజలు బస్సు షెల్టర్ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్లగా సొంత నిధులతో బస్ షెల్టర్ నిర్మించారు. ఈ బస్ షెల్టర్ ను ఆదివారం ఉదయం 10:32 నిమిషాలకు మంత్రివర్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్, ఏసిపి అని శెట్టి రఘులు ప్రారంభోత్సవానికి విచ్చేయు చున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# మంచినీటి సరఫరా లో పాపటపల్లి భేష్

**జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్**



**ఖమ్మం జూన్ 14 ప్రజా జ్యోతి :** వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా మంచినీటి సరఫరా పాపటపల్లి గ్రామంలో సమర్థవంతంగా నిర్వహించినందుకు జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ హర్షం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ యాప్ సర్వే పరిశీలనకు వచ్చిన ఆయన గ్రామం అంతా పరిశీలించి రికార్డుల నిర్వహణ మరియు మంచినీటి సరఫరా వివరాలు కార్యదర్శి ద్వారా తెలుసుకున్నారు. అలాగే మంచినీటి సరఫరా గురించి ప్రజలను అడిగి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హ్యాండ్ బోర్లను తనే స్వయంగా పరిశీలించి శానిటేషన్ పనులు వద్దకు తానే స్వయంగా వెల్లి పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని మరియు స్పెషల్ ఆఫీసర్ ను , పంచాయతీ సిబ్బందిని అభినందించారు .

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి:** పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్, హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రంలో 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించాలని ఆయన తెలిపారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన అన్నారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సిసిఎల్ఏ అన్నారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి, ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే పక్షం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో జిల్లాలో 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు, ఫిజికల్ గా 5 వేల దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు నిమగ్నమైనందున పెండింగులో ఉన్నట్లు, ఇక వీటిపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆర్డీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ ధరణీ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించి, సూచనలు చేశారు. చిన్న చిన్న కారణాలతో దరఖాస్తులు తిరస్కరించవద్దని, ఎలా ఆమోదించాలి అనే భావనతో ముందుకు వెళ్లాలని అన్నారు. తహశీల్దార్ రోజుకు కనీసం 25 దరఖాస్తులు పరిష్కరించాలని, ఈ దిశగా కార్యాచరణ చేసి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ధరణి మాడ్యూల్స్ పై తహశీల్దార్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐఎంఏ హాలులో రిజర్వేషన్ల పై సదస్సు



**ఖమ్మం జూన్ 14 ప్రజా జ్యోతి.:** రిజర్వేషన్ల చరిత్ర, నేపథ్యం, అమలు, నేడు రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు తది తర అంశాలపై ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాలులో శనివారం 15వ తేదీన ఉదయం 10 గంటలకు సదస్సు ఏర్పాటు చేసినట్లు వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ, గౌరవ అధ్యక్షురాలు షేక్.నాజిమ తెలిపారు . శుక్రవారం ఎస్సీ , ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ వారు సందర్భంగా మాట్లాడుతూ పైన పేర్కొన్న అంశాలతో పాటు స్థానిక సంస్థలలో బీసీల సముచిత రిజర్వేషన్లు , ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల విషయంలో బలహీన వర్గాల రిజర్వేషన్ల పై చర్చలు ఉంటాయన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ, సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ వై.ప్రభంజన్ యాదవ్, రాడియన్స్ అసిస్టెంట్ ఎడిటర్ ఆయేషా సుల్తానా, నంగారా భేరి వ్యవస్థాపక సభ్యులు జై సింగ్ రాథోడ్, నంగారా భేరి గౌరవ సలహాదారులు బిపి. మండల్, చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు చిట్యాల శ్వేత, సామాజిక ఉద్యమకారిణి మారోజు సృజన, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, సీనియర్ అడ్వకేట్ మాంద్ర మల్లయ్య, సామాజిక విశ్లేషకులు జనార్దన్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు మారోజు సోమన్న లు సదస్సులో పాల్గొంటున్నారని ప్రకటించారు. సదస్సుకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి నాయకులు జయ, స్పందన, జ్యోతి, యాక లక్ష్మి, లలిత బాయి, నాగమణి, నీలావేణి, జాన్‌బీ, పార్వతీ పాల్గొన్నారు .

# ముఫ్తీ ఇంట వలీమాకు హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి:** ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాస్మీ కుమారుడి వివాహం సందర్భంగా నగరంలోని ఈఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వలీమా వేడుకకు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వరుడు మహమ్మద్ జమాలుద్దీన్ ఉసామాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, షేక్ మియా భాయ్, జహీర్ అలీ, ఇలియాజ్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యులకు అందుబాటులో ధరణ: మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు. శుక్రవారం నాడు డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై ఈరోజు జరిగిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.లోపభూయిష్టమైన 2020చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రిగారు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.


# స్కూళ్ళు-కాలేజీల బస్సులపై ఆర్టీవో అధికారుల విస్తృత తనిఖీలు

### నిబంధనలు పాటించని స్కూలు బస్సులు సీజ్

**బోనకల్,జూన్14,ప్రజాజ్యోతి:** తెలంగాణాలో జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కాగా స్కూళ్ళు,కాలేజీల బస్సులను వైరా ఆర్టిఓ వరప్రసాద్ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సు లపై ఫోకస్ పెట్టారు.ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టి కిట్, ఫస్ట ఎయిడ్ కిట్ లను క్షణంగా తనిఖీలు చేస్తున్నారు.నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై వేటు వేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పిల్లలను రవాణా చేస్తున్న జాకబ్ గాప్ స్కూల్ తో పాటు మరికొన్ని బస్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఫిట్నెస్ కచ్చితంగా పాటించాలన్నారు. విద్యాసంస్థలకు చెందిన బస్సులకు ఏటా ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలని, డ్రైవర్ ఆరోగ్యంగా ఉండాలని, 60 ఏళ్లు మించకూడదని చెప్పారు. డ్రైవర్ వివరాలను ఆర్టీఏ కార్యాలయంలో సంప్రదించాలని, 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారినే నియమించుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదు పుస్తకం, ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచాలని, ప్రతి బస్సులో అటెండర్‌ను నియమించాలని సూచించారు. జాబితాతో పాటు బస్సు రూట్ ప్లాన్ జత చేయాలని స్పష్టం చేశారు. డ్రైవర్ అగ్నిమాపక యంత్రం,ఆర్టిఓ నిర్వహించే ఒక-రోజు రిఫ్రెషర్ శిక్షణా కోర్సుకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.నిబంధనలు పాటించని స్కూలు బస్సును సీజ్ చేసి తరలించారు.



## జగన్నాథ రథ యాత్ర మహోత్సవానికి మంత్రి తుమ్మలను ఆహ్వానించిన భక్త బృందం



**ఖమ్మం ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి:** ఇస్కాన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 2024 జులై 10 వ తారీకున బుధవారం రోజున అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాథ్ రథయాత్ర మహామహోత్సవం నిర్వహిస్తుండగా... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని హాజరుకావాలని జగన్నాథ భక్త బృందం సభ్యులు కోరారు. ఇందుకోసం మంత్రి తుమ్మల కి ఆహ్వానం అందించారు. 10వ తేదీన మధ్యాహ్నం 12 గం లకు వర్తక సంఘం (కిన్నెరసాని థియేటర్ ) నుండి మొదలై వైరా రోడ్ మీదిగా రోటరీనగర్ రాజ రాజేశ్వరి దేవస్థానం ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 6 గంటలకు ముగియనున్నదన్నారు. సాయంత్రం6 నుండి 8 గంటల వరకు- భజనలు, శ్రీ జగన్నాథ్ లీల కథ,మహారతీ మహా ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇస్కాన్ బృందం ఖమ్మం అక్షయ పాత్ర ఆధ్వర్యంలో రోగులు, పేదలు, రైతులు, మార్కెట్ హమాలిలు, వివిధ పనుల నిమిత్తం ఖమ్మం వచ్చిన వారికి అక్షయపాత్ర ఆధ్వర్యంలో వరంగల్ నుండి తీసుకొచ్చి భోజనం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. ఈ ఇబ్బందులు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో కిచెన్ షెడ్ ఏర్పాటు చేసి భోజనం తయారూ చేసి వివిధ వర్గాల వారికి అందించెలా చూడాలని కోరారు. ప్రభుత్వం తరఫున ఇస్కాన్ బృందానికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు..

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**మధిర జూన్ 14 ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని జలగుమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజా వేదిక రిపోర్టర్ దోర్నాల సంతోష్ కుమార్ జన్మదిన సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్డులో ఉన్న ఆదరణ సేవా ఫౌండేషన్ నందు రిపోర్టర్ సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వారికి కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించాలని తోటి వారికి సహాయం చేయడం వలన నిజమైన ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు కుటుంబాల జరిగే చిన్న చిన్న ఫంక్షన్లను ఇలాంటి వారి మధ్య జరుపుకోవడం వలన వారికి చేయూతనం అందించడం జరుగుతుందన్నారు తమకున్న దానిలో ఎంతో కొంత పేదవారికి సాయం చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు



# పేదల రక్షణ కవచం

**నిజాయితీకి నిలువెత్తు రూపం**

**అక్రమార్కులకు కొదమ సింహం**

**అపర చాణిక్యుడు**

**పట్టు వదలని విక్రమార్కుడు**

**స్నేహమంటే ప్రాణం**

**భూమి పుత్రుడా భట్టి జయహెూ**

**జననాయక శతమానం భవతి**




**బోనకల్,జూన్ 14, ప్రజా జ్యోతి:** హృదయంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకునే నాయకులే నూతన చరిత్రను సృష్టిస్తారు. సామాన్యులు, బడుగులు, అట్టడుగు వర్గాల జీవితాలకు ఒక కొత్త దిశ, దశను అలాంటివారే ప్రసాదించగలరు. డాక్టర్ బాబా సాహెబ్ భీంరావు రాంజీ అంబేద్కర్, మహాత్మాగాంధీ, కార్ల్ మార్క్స్ వంటి మహనీయుల ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా జీవితాన్ని అర్థవంతంగా మలచుకుని ... చేసే ప్రతి పనిలో, మాట్లాడే ప్రతి మాటలో నిజాయతీ నిబద్ధతను కనబరిచే భట్టి విక్రమార్క ఇవ్వాళ నాయకత్వానికే కొత్త అర్థం చెబుతున్నారు. సమాజాన్ని నిరంతరం సానుకూలంగా ప్రభావితం చేస్తూ, ఎప్పుడూ చుట్టూ ఉన్నవాళ్ళ బాగు కోరే భట్టి విక్రమార్క జన్మదినం ఇవ్వాళ. సమాజ హితం కోరే వారంతా భట్టి విక్రమార్క పుట్టిన రోజును పర్వదినంగా అభివర్ణిస్తున్నారు. పట్టు వదలని విక్రమార్కుడు, అపర చాణక్యుడు, రాజకీయాల్లో రాణించాలంటే కులం, డబ్బు మూలం కాదు ప్రణాళిక, పట్టుదల, కార్యాచరణ ఉండాలని నేటి తరానికి ఆచరించి చూపిన దిక్సూచి.. నిలువెత్తు నిదర్శనం సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ఉప ముఖ్యమంత్రిగా ఎదిగిన భట్టి విక్రమార్క నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత. భట్టి విక్రమార్క మనిషిని ప్రేమిస్తారు. మనిషి గురించి తెలుసుకోవడానికి ఉత్సుకత చూపిస్తారు. తెలిసిన వాళ్ళైనా తెలియనివాళ్లు అయినా కనిపించిన మనిషిని హృదయపూర్వకంగా నవ్వుతూ పలకరిస్తారు. మానవ సంబంధాలు, సమాజం మీద మనం వేసే ముద్ర, మన నైపుణ్యాలు ఇవి నిజానికి ఎవరికైనా వెలకట్టలేని ఆస్తి. ఆ రకంగా చూస్తే మానవతావాది భట్టి విక్రమార్క మరెవరూ అందుకోలేని స్థాయిలో ఉన్న అత్యంత గొప్ప ధనవంతుడు అని చెప్పక తప్పదు. పేదల బాగుకోసం నిత్యం తపన పడే భట్టి విక్రమార్క ఆ క్రమంలో ఎక్కడ రాజీ పడకుండా, తాను అనుకున్నది సాధిస్తున్న ధీరోదాత్తుడు. బడుగులు, నిరుపేదలు బాగా చదువుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని పరితపించే యోగి. కోరుకోవడమే కాదు అందుకు మార్గాలను అన్వేషించి నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించే సంస్కర్త. నిజాయితీకి నిలువెత్తు రూపం.. అక్రమార్కులకు కొదమ సింహం. ఉప ముఖ్యమంత్రిగానూ,ఆర్థిక మంత్రిగానూ జన జీవితాలను గుణాత్మకంగా మార్చే ఏ ఒక్క అవకాశాన్నీ జారవిడువలేదు ఆయన. తాజా బడ్జెట్లో సంక్షేమానికి ఆయన పెద్దపీట వేసిన తీరే అందుకు తార్కాణం. మధ్యలో మరే దళారీతోనూ పని లేకుండా ప్రభుత్వ నిధులను నేరుగా అర్హులైన పేదలకు గడపల దరికి చేర్చిన ఆధునిక భగీరతుడు భట్టి విక్రమార్క. చదువు సంస్కారాన్ని నేర్పుతుంది అనడానికి నిలువెత్తు నిదర్శనం భట్టి విక్రమార్క. వ్యక్తిగత జీవితంలో క్రమశిక్షణకు ఆయన పెట్టింది పేరు. ప్రేమ, ఆప్యాయతలకు ఆయన ప్రతిరూపం. కాంగ్రెస్ భావజాలాన్ని బతికించేందుకు ఆయన ఓ జ్వలించే సైనికుడిలా నిత్యం ప్రయత్నిస్తుంటారు. ఎదుటివారి కోణంలో నుంచి సమస్యలను అర్థం చేసుకుని, శాయశక్తులా సాయం చేయడానికి సదా సిద్ధంగా ఉండే భట్టి విక్రమార్క వంటివారే ఈ సమాజానికి చోదక శక్తులు... నిత్య స్ఫూర్తి ప్రదాతలు. కుటుంబం, వ్యక్తిగత ఆనందం కన్నా ప్రజలు, పేదల కష్టాలు, పల్లెల్లో నిత్య సంచారమే ఆయనకు ప్రియమైన వ్యాపకం. ఏ స్థాయిలో ఉన్నా ఆయన జీవన విధానం సాధారణంగా ఉంటుంది. కాళ్లు యెన్నడూ నేలకు ఆనించే జీవిస్తారు. పల్లెని, పచ్చదనాన్ని ఆయన ఆస్వాదిస్తారు. స్నేహమంటే ప్రాణం పెట్టే ఆయన, తన వారు అనుకుంటే ఎంత దాకా అయినా వెళ్లి వారికోసం దేన్నైనా ధిక్కరించి పోరాడుతారు.చేసే సాయం గోప్యంగా ఉంచే ఆయన ఏనాడూ ఆడంబరాల జోలికిపోరు. ప్రచారాల పట్టింపు లేకుండా పని చేసుకోవడమే ఆయనకు తెలిసిన విద్య. కమ్యూనిస్టుల కంచుకోటలు బద్దలు కొట్టి వరుసగా నాలుగు సార్లు మధిర ఎమ్మెల్యేగా గెలిచిన రాజకీయ దురంధరుడు భట్టి విక్రమార్క.

# ప్రారంభంలోనే పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ

**విద్యా ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేస్తాం**

**ప్రధానోపాధ్యాయులు నాగమణి**

**బోనకల్, జూన్ 12, ప్రజా జ్యోతి:ద** వేసవి సెలవు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో పునర్ ప్రారంభం అయ్యాయి.మండల పరిధిలోని గల 22గ్రామాల పరిధిలోని విద్యార్థులతో పాటు చిన్నబిరవల్లి పాఠశాలలో ప్రారంభంలోనే పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్ర చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పునర్ ప్రారంభం మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయటం శుభ పరిణామని గ్రామ పెద్దలు అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మీద ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పాఠశాలలకు అవసరమైనటువంటి అన్ని సౌకర్యాలు మెరుగు పరచటానికి అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలకు అవసరమైన నిధులను ఇవ్వటం జరిగిందని,అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా సుమారుగా 2 లక్షల రూపాయలు నిధులు మంజూరవ్వగా వాటి ద్వారా పిల్లలకు తాగునీటి సౌకర్యం,బాల- బాలికలకు వేరువేరుగా టాయిలెట్ సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, స్కూల్ మైనర్ రిపేర్లు, అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్కూల్ యొక్క ఎన్రోల్మెంట్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇంకొక టీచర్ పోస్టు మంజూరు అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు విద్యతోపాటు ఆటపాటలతో మానసిక వికాసం జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలల్లో భట్టి విధానం వల్ల పిల్లల యొక్క మానసిక స్థితి దెబ్బతింటుందని ఈ సంవత్సరం నుంచి కార్పొరేట్ స్కూల్స్ దీటుగా ఇంగ్లీష్ మీడియం , సెమీ రెసిడెన్షియల్ సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సౌకర్యాన్ని గ్రామ ప్రజలు తమ పిల్లలను బడిలో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు సునీత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనూష, ఎఫర్ట్ సంస్థ నిర్వాహకరాలు నరసమ్మ ,మాజీ ఉప సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్ రావు, గ్రామ పెద్దలు చంద్ర వెంకటరావు, బుద్ధ భూపాల్, జర్నలిస్ట్ మర్సకట్ల సంజీవరావు అంగన్వాడి టీచర్స్ ఎం నాగలక్ష్మి, ఎం మరియమ్మ, అమ్మ ఆదర్శ కమిటీ మెంబర్స్, పాఠశాల పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

